ధర్నాలో మాట్లాడుతున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

మున్సిపల్ వైస్ చైర్మన్ హరీశ్‌రెడ్డి, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు బాబు

కృష్ణకాలనీ, జనవరి 4 : మున్సిపాలిటీల్లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, ఎన్ ఎంఆర్, ఫిక్స్‌డ్ పే, తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, మున్సిపాలిటీ కార్మిక సంఘం అధ్యక్షుడు బండారి బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న 48 గంటల నిరసన సమ్మెలో భాగంగా శనివారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా చేశారు. బీఆర్ఎస్ నుంచి మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి మద్దతు తెలిపి మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడితో కలిసి మాట్లాడారు. రెండో పీఆర్సీలో కనీస వేతనం నెలకు రూ.26 వేలు చెల్లించాలని, ఏపీలో ఇస్తున్నట్లు నెలకు రూ.21 వేల వేతనం అమలు చేయాలని, కేటగిరీల వారీగా వేతనాలు ఇవ్వాలన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేసి, హెల్త్ ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హత ఉన్న వారికి ప్రమోషన్లు ఇవ్వడం లేదన్నారు. కార్మికులకు ఎలాంటి రక్షణ సదుపాయాలు కల్పించకపోవడంతో పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగి అనేక మంది మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విధుల్లో మృతి చెందినప్పటికీ ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం చెల్లించడం లేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు శిలపాక నర్సయ్య, అంతడుపుల సమ్మయ్య, ఎడ్ల సాయన్న, పుల్ల అశోక్, బండారి మహేశ్, బండారి కార్తీక్, బుస్స రవి, మొకిడి సురేశ్, కొడం శ్రీనివాస్, మంతెన రాధాకృష్ణ, నగవత్ దేవేందర్, అమర గొండ రాజ్‌కుమార్, సర్వం రామకృష్ణ, కొర్రి శ్రీను, నగావత్ రాజు, అల్లూరి మంజుల, రేణుకుంట్ల నిర్మల, ఓనపాకల సమ్మక్క, కోడి రాజేశ్వరి, జనగాం లక్ష్మి, పులిగంటి పద్మ, బోడికల సురేశ్, మట్టెవాడ రమేశ్, పెద్దోజు విక్రమ్, గుంటి మహేశ్‌కుమార్ పాల్గొన్నారు.

మంథనిలో యథేచ్ఛగా ఇసుక దోపిడీ

బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గీతాబాయి

కేదారి గీతాబాయి

మహదేవపూర్, జనవరి 4 : మంథని నియోజకవర్గంలో ఇసుక దోపిడీ యథేచ్ఛగా సాగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయి అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అన్నారం దిగువన గోదావరిలో ఏర్పాటు చేసిన ఇసుక క్వారీలో అక్రమాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. గోదావరి నదిలోనే రోడ్లు వేసి లారీలతో ఇసుక రవాణా చేస్తున్నారని, దీంతో బరాజ్‌కు రాబోయే రోజుల్లో ప్రమాదం పొంచి ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు, మూడు రోజుల్లోనే ఇసుక క్వారీలను రద్దు చేస్తామని కాంగ్రెస్ ప్రకటించి యేడాది గడుస్తున్నా నోరుమెదపడం లేదన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

మహిళలు అప్రమత్తంగా ఉండాలి

భూపాలపల్లి రూరల్, జనవరి 4 : సైబర్ నేరాలతో మహిళలు అప్రమత్తంగా ఉండాలని షీ టీం హెడ్ కానిస్టేబుల్ దేవేంద్ర అన్నారు. శనివారం భూపాలపల్లి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా 'బేటీ సమ్మాన్ –రెస్పెక్ట్ ద గర్ల్స్' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా షీ టీం ఎస్సై ఎండీ ఫజల్ ఖాన్, హెడ్ కానిస్టేబుల్ దేవేంద్ర, 'భరోసా' టీం సభ్యులు రమ్య తులసి, హారిక, కోమలత హాజరయ్యారు. హెడ్ కానిస్టేబుల్ మాట్లాడుతూ సైబర్ నేరాలకు 1930 నంబర్‌కు, మహిళలకు ఇబ్బందులకు గురిచేస్తే షీ టీమ్స్ నంబర్ 8712658162కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపల్లి శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, ప్రిన్సిపాల్ అనిల్, కోఆర్డినేటర్ శివ కోటేశ్వర్‌రావు, అకాడమిక్ డీన్ స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనుగోలు వివరాలు ట్యాబ్‌లో ఎంటర్ చేయాలి

రేగొండ, జనవరి 4 : ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎప్పటికప్పుడు కొనుగోళ్ల వివరాలు ట్యాబ్‌లో ఎంట్రీ చేయాలని అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 13, 963 మంది రైతుల నుంచి 70,541 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, రూ.165.65 కోట్లు చెల్లించామన్నారు. కల్లాల్లో ఉన్న ధాన్యం త్వరలోనే మిల్లులకు పంపనున్నట్లు తెలిపారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్ ఉన్నారు.

రోడ్డు విస్తరణలో నాణ్యతకు తూట్లు

- **అధికారుల పర్యవేక్షణ లోపం.. కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం**
- **బురదలోనే సైడ్ కాల్వ బెడ్ నిర్మాణ పనులు**

బురద నీటిలోనే చేపట్టిన డ్రైనేజీ బెడ్ నిర్మాణ పనులు, బురదలో బెడ్ నిర్మాణం చేపట్టగా పైకి తేలిన నీరు

ములుగు, జనవరి 4(నమస్తేతెలంగాణ) : ములుగు జిల్లా కేంద్రంలోని బండారుపల్లి రోడ్డులో కిలో మీటర్ వరకు కొనసాగుతున్న ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా కొనసాగుతున్నాయి. ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణంలో భాగంగా ముందస్తుగా చేపడుతున్న సైడ్ కాల్వ నిర్మాణ పనులు నిబంధనల ప్రకారం జరగడం లేదు. రోడ్డును విస్తరింపజేసేందుకు ప్రభుత్వం రూ.6కోట్ల నిధులను కేటాయించగా గత సంవత్సరం సెప్టెంబర్ 12వ తేదీన మంత్రి సీతక్క, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, కలెక్టర్ టీఎస్ దివాకరతో కలిసి పనులకు శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి కొనసాగుతున్న పనులను పర్యవేక్షించాల్సిన ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోకపోవడంతో సదరు కాంట్రాక్టర్ నిర్మాణ పనులను ఇష్టారాజ్యంగా కొనసాగిస్తున్నాడు. రోడ్డుకు రెండు వైపులా ఒకే మాదిరిగా రోడ్డును విస్తరింపజేయాల్సి ఉన్నప్పటికీ కుడి వైపు 40ఫీట్లు, ఎడమ వైపు 45ఫీట్ల మేరకు విస్తరింపజేస్తూ నిర్మాణ పనులను సైతం నాసిరకంగా చేపడుతున్నాడు. ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టు భవన సముదాయాల ప్రహరీలను కూల్చి వేసి సైడ్ కాల్వల నిర్మాణ పనులను కొనసాగిస్తున్నాడు. శనివారం ఆర్‌అండ్‌బీ ఈఈ కార్యాలయం కూతవేటు దూరంలో ఉన్న కృష్ణకాలనీ వద్ద సైడ్ కాల్వల కోసం బెడ్ నిర్మాణ పనుల్లో నిబంధనలు పాటించకుండా పనులు చేపట్టారు. రోడ్డు పక్కన ఉన్న సైడ్ కాల్వ నుంచి ఒక వైపు డ్రైనేజీ నీరు నిర్మాణ పనుల లోకి వస్తున్నప్పటికీ కార్మికులు వాటిని పట్టించుకోకుండా బురద నీటిలోనే సిమెంట్ కాంక్రీట్ మిక్చర్‌ను లారీల ద్వారా పోస్తూ పనులను తూతూ మంత్రంగా చేస్తున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కనే ఉన్న పాత కోర్టు ప్రహరీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా సగం వరకు కూలిపోవడంతో అధికారుల ఆదేశాల మేరకు కాంట్రాక్టర్ తిరిగి ఆ ప్రహరీని నిర్మిస్తున్నాడు. డ్రైనేజీ నిర్మాణంపై కృష్ణకాలనీ వాసులు ఇటీవల అభ్యంతరాలు తెలిపి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వాటిని పట్టించుకోకుండా రోడ్డు విస్తర్ణణ పనులను సదరు కాంట్రాక్టర్ ఇష్టారీతిన పూర్తి చేస్తున్నాడు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఈఈ వెంకటేశ్‌ను వివరణ కోరగా నాణ్యత విషయంలో రాజీపడేది లేదని, పనులను పర్యవేక్షించి నాణ్యత లోపిస్తే చర్యలు చేపడుతామని తెలిపారు.

భవిష్యత్‌ను నిర్ణయించేది బాల్యమే

సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్యలాల్

ములుగురూరల్, జనవరి 4 : బాలలకు ఉత్తమ బాల్యాన్ని అందించడమే సమాజ లక్ష్యమని, భవిషత్‌ను నిర్ణయించేది బాల్యమేనని ములుగు సీనియర్ సివిల్ కోర్టు జడ్జి కన్నయ్యలాల్ అన్నారు. శనివారం ఆపరేషన్ స్మైల్ సమన్వయ సమావేశాన్ని ములుగులో నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడారు. బాలకార్మిక వ్యవస్థ ఓ అనాగరిక చర్య అని, మైనర్ పిల్లలను పనిలో పెట్టుకుంటే ఉపేక్షించేది లేదని అన్నారు. 14యేళ్ల లోపు పిల్లలు తప్పని సరిగా బడిలోనే ఉండేలా సంక్షేమశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సౌఖ్య మాట్లాడుతూ బాల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. మైనర్ పిల్లలపై పనులు చేయిస్తూ పట్టుపడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ వసూధ, ఏఎల్‌వో వినోద పాల్గొన్నారు.

ఎంపికైన వార్డెన్‌లకు నియామకపత్రాలు అందిస్తున్న జిల్లా అధ్యక్షుడు రాజు

వార్డెన్‌ల ఫోరం ఎంపిక

ములుగురూరల్, జనవరి 4 : తెలంగాణ వసతి గృహాల అధికారుల ఫోరం ములుగు జిల్లా కమిటీని శనివారం టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు పోలు రాజు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా సరిత, కార్యదర్శిగా ప్రశాంత్, అసోసియేట్ అధ్యక్షుడిగా రంగారావు, కోశాధికారిగా చక్రవర్తి, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, కార్యదర్శులుగా శ్రీలత, మానస, సహ కార్యదర్శులుగా రవి, కుమారస్వామి, రేణుక, ఓదెమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాగరాజు, పబ్లిసిటీ సెక్రటరీ లక్ష్మి, కల్చరల్ సెక్రటరీగా ప్రతాప్, ఈసీ మెంబర్లుగా రాందాస్, సడాలు, మనోజ్‌కుమార్, రామన్నను ఎన్నుకున్నారు. అనంతరం వారికి నియామకపత్రాలను జిల్లా అధ్యక్షుడు అందజేశారు. కార్యక్రమంలో టీఎన్‌జీవో ఉపాధ్యక్షుడు కుమారస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కృష్ణకాలనీ/ మహదేవపూర్, జనవరి 4 : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11 కేవీ రాంనగర్ ఫీడర్ మరమ్మత్తులు పనులు చేయనున్నందున రెడ్డికాలనీ, ఎల్‌బీ నగర్, బస్టాండ్ రోడ్, సుభాష్ కాలనీ, రాంనగర్, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో నేడు (ఆదివారం) ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ కే విశ్వాస్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు. అలాగే మహదేవపూర్ సబ్ స్టేషన్ పరిధిలో 11కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల నేపథ్యంలో ఉదయం 9 నుంచి మధ్యాన్నం 12 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ అధికారి శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సమగ్ర సేవలను అందించాలి

ములుగురూరల్, జనవరి 4 : ఐసీడీఎస్ ద్వారా గర్భిణులకు, చిన్నారులకు, బాలింతలకు సమగ్ర సేవలు అందించాలని డీడబ్ల్యూవో శిరీష అన్నారు. శనివారం జిల్లా సంక్షేమ కార్యాలయంలో నాలుగు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని సిబ్బందితో ఆమె సమీక్ష నిర్వహించి మాట్లాడారు. సిబ్బంది లబ్ధిదారులకు సకాలంలో న్యాయమైన సేవలను అందించాలని అన్నారు. ప్రతి ప్రాజెక్టులో అందుబాటులో ఉన్న పోషణ్ అభియాన్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాను అన్ని అంశాల్లో ఐసీడీఎస్ విభాగంలో ముందంజలో ఉండేలా సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు.

బ్రాహ్మణపల్లిలో బయో మందులు సీజ్

బయో మందులు సీజ్ చేస్తున్న అధికారులు

మహదేవపూర్, జనవరి 4 : మండలంలోని బ్రాహ్మణపల్లిలో అక్రమంగా నిల్వ ఉంచిన బయో మందులను శనివారం వ్యవసాయ శాఖ అధికారులు సీజ్ చేశారు. మండలానికి చెందిన పలువురు రైతుల ఫిర్యాదుతో గ్రామానికి చెందిన కొరిపెల్లి రామారావు ఇంట్లో ఏడీఏ శ్రీపాల్ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. ప్రగతి అగ్రిసైన్స్‌కు చెందిన సుమారు రూ.3 లక్షల విలువైన బయో మందులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బిల్లులు మొత్తం రామారావు పేరుపై ఉన్నాయని, సదరు కంపెనీపై తగిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ తెలిపారు. బయోమందులను మోతాదులో అమ్మకూడదని, అమ్మితే చర్యలు తప్పవన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ సామగ్రి పంపిణీ

మంగపేట, జనవరి 4 : మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌కు చెందిన 40మంది టెన్త్ విద్యార్థులకు స్థానిక మాజీ సర్పంచ్ జవంగుల చంద్రశేఖర్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు రవీంద్ర శనివారం ఫ్యాడ్లు, పెన్నులు, ఇతర స్టేషనరీ సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో మేనక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'మహిళా శక్తి'తో ఆర్థికాభివృద్ధి : కలెక్టర్

సంచార మత్స్య విక్రయ వాహనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

భూపాలపల్లి రూరల్, జనవరి 4 : ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. శనివారం ఆయన ఐడీఓసీ కార్యాలయంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో సంచార వాహనాన్ని మహిళా సంఘాలకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ సంచార చేపల విక్రయానికి రూ.10 లక్షల విలువైన వాహనాన్ని మహిళా సంఘాలకు మంజూరు చేసిందన్నారు. మల్హార్ మండలం తాడిచెర్ల గ్రామానికి చెందిన చిగిరి మీనకు 60 శాతం సబ్సిడీతో వాహనం అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారి అవినాశ్, డీఆర్డీవో నరేశ్ పాల్గొన్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలకు పూర్వ ప్రాథమిక విద్యా పరికరాలు, అంగన్ ప్రీ స్కూల్ పిల్లలకు ఏకరూప దుస్తులను ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్ రాహుల్‌శర్మ అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలోని రెండు అంగన్వాడీ ప్రాజెక్టులకు 394 ర్యాక్స్, 334 రౌండ్ టేబుల్స్, 334 రెక్టాంగిల్ టేబుల్స్, 408 మ్యాపులు పంపిణీ చేసినట్లు చెప్పారు.

రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించాలి..

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని మంత్రి పొన్న ప్రభాకర్ అన్నారు. శనివారం ఆయన హైదరాబాద్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. వీసీ అనంతరం ఆర్టీవో, వైద్య, పంచాయతీరాజ్, జాతీయ రహదారులు, ఆబ్కారీ, తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశమై మాట్లాడారు. జనవరి నెల మొత్తం రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై వ్యాస రచన పోటీలు నిర్వహించాలన్నారు. యూనిసిఫ్ మార్గదర్శకాల ప్రకారం కాటారం, భూపాలపల్లి రెవెన్యూ డివిజన్ల వారిగా చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్ నెస్ పార్క్‌ల ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని సూచించారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కంటిచూపు లేని వారి కోసం ఎంతో శ్రమపడి లూయిస్ బ్రెయిలీ కనిపెట్టారని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమాలలో అదనపు కలెక్టర్లు విజయలక్ష్మి, అశోక్‌కుమార్, సంక్షేమ అధికారి చిన్నయ్య, ఆర్టీవో సంధాని, డీఎంహెచ్‌వో మధుసూదన్, డీఈవో రాజేందర్, సీడీపీవోలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి సీతక్క హామీతో సీఆర్టీల సమ్మె విరమణ

ఓఆర్ఎస్‌ను అందించి సమ్మె విరమింపజేస్తున్న డీడీ పోచం

ఏటూరునాగారం, జనవరి 4 : మండలకేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం వద్ద గత 13 రోజులుగా సీఆర్టీలు చేపడుతున్న సమ్మెను శనివారం విరమించుకున్నారు. మంత్రి సీతక్క ఇచ్చిన పలు హామీల మేరకు సమ్మెను విరమించినట్లు సీఆర్టీల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోడం రవీందర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండ రామయ్య, ధరమ్‌చోటు రాజు తెలిపారు. తమను రెగ్యులర్ చేయడం, మినిమం టైం స్కేల్ విషయంపై సీఎంతో చర్చిస్తామని సీతక్క చెప్పినట్లు పేర్కొన్నారు. ప్రతి నెలా 1వ తేదీన వేతనాలు చెల్లించడంతోపాటు మహిళా సీఆర్టీలకు 180రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులను ఇవ్వడం, ప్రమాదశాత్తు మృతి చెందిన సీఆర్టీలకు ఆర్థిక సాయం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొందన్నారు. కాగా, ఈ సమ్మె వద్దకు గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ పోచం చేరుకొని సీఆర్టీలకు ఓఆర్ఎస్ఎల్ ప్యాకెట్లను అందించి విరమింపజేశారు. అనంతరం తాము సమ్మె విరమించుకున్నామని, విధుల్లో చేరుతామని పేర్కొంటూ లిఖితపూర్వకంగా ఐటీడీఏ పీవో చిత్రామిశ్రాకు సీఆర్టీలు లేఖ అందించారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

చిట్యాల : బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తున్న గండ్ర

చిట్యాల/ గణపురం/ మొగుళ్లపల్లి, జనవరి 4 : చిట్యాల మండల నవాబుపేటలో బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శనివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన తిప్పని అశోక్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం, రూ.4వేల ఆర్థిక సాయం, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు చెక్క సాంబయ్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు రూ.4వేలు, ప్రమాదవశాత్తు గాయపడిన ఎండీ సన్నీని పరామర్శించి రూ.4వేల ఆర్థిక సాయం వేరు వేరుగా అందజేశారు. అలాగే గణపురం మండలం చెల్పూరు గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు సీతా సదానందం తల్లి యశోద ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని గండ్ర పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ చిట్యాల మండల నాయకులు పిట్ట సురేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు సాదా రాజు, హైమత్ పాషా, వలబోజు నరేశ్, పప్పు శ్రీను, రఫీ, ఇసంపెల్లి రాములు, దేవునూరి మనోహర్, సాదా రాజేశ్, ఎలుకటి రాజు, చేరిపెల్లి దేవేందర్, చింతనిప్పుల యశ్వంత్, శ్రీనివాస్, రాకేశ్, చెల్పూర్ తాజా మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు, సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రజియా, గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లూరి శ్రీనివాస్, నాయకులు పిన్నింటి శ్రీనివాస్‌రావు, దాసరి రవి, యూత్ అధ్యక్షుడు తోట పవన్, చీటీ కృష్ణ, అంజద్ పాషా, సాయి ఉన్నారు. అలాగే మొగుళ్లపల్లి మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన లడే సమ్మరావు కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. ఆయన వెంట చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేశ్, మహిపాల్ తదితరులు ఉన్నారు.

బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్ : విద్యార్థులకు రగ్గులు, దుప్పట్లు అందిస్తున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్/ రేగొండ/ గణపురం/ చిట్యాల/ మొగుళ్లపల్లి/ టేకుమట్ల, జనవరి 4 : జంగేడు కస్తూర్బా పాఠశాల చుట్టు పక్కల బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం ఆయన జంగేడు కస్తూర్బా బాలికల పాఠశాల, రేగొండ కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాల, గణపురరం మండలంలోని బీసీ, మోడల్, కేజీబీవీ పాఠశాలలు, చిట్యాల మండలకేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థినుల వసతి గృహం, కస్తూర్బా గాంధీ విద్యాలయం, మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాల మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాల, టేకుమట్ల కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేశారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. జంగేడు పాఠశాల ప్రహరీ ఎత్తు తక్కువగా ఉండడంతో కొంత మంది లోపలికి వచ్చి గ్రౌండ్‌లో మద్యం సేవిస్తున్నారని, వెళ్లి పోవాలని చెప్తే బెదిరిస్తున్నారని ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. పాఠశాల చుట్టు పక్కల బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని, ప్రహరీ నిర్మాణానికి చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో ని విద్యార్థులకు వేడి నీటికోసం గీజర్స్, సురక్షిత మంచినీటికి ఆర్‌వో ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అన్ని సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు రగ్గులు, దుప్పట్లు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈవో రాజేందర్, బీసీ సంక్షేమ అధికారి శైలజ, రేగొండ ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, డీటీ అబ్దుల్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, గణపురం తహసీల్దార్ సత్యనారాయణ స్వామి. ఎంపీడీవో భాస్కర్, చిట్యాల ఏఎంసీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, వైస్ చైర్మన్ రఫీ, ప్రిన్సిపాల్ రమేశ్, స్పెషల్ ఆఫీసర్ సుమలత, మొగుళ్లపల్లి తహసీల్దార్ సునీత, ఎంపీడీవో హుస్సేన్, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, ప్రిన్సిపాల్స్ శైలజ, రాజేశ్, టేకుమట్ల మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ, తసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్వప్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీశ్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

రోబోటిక్స్ శిక్షణ పరిశీలన

ములుగురూరల్, జనవరి 4 : బండారుపల్లి టీజీఆర్ఎస్ గురుకులంలో శనివారం విద్యార్థులకు నిర్వహించిన రోబోటిక్స్ శిక్షణను కలెక్టర్ టీఎస్ దివాకర పరిశీలించారు. విద్యారంగంలో సృజనాత్మకతను ప్రోత్సహించే లక్ష్యంతో శనివారం 10పాఠశాలల్లో 1088మంది విద్యార్థులకు రోబోటిక్స్ శిక్షణ అందించినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి శిక్షణ కార్యక్రమాలు దోహదపడుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.

గడువులోగా సర్వే పూర్తి చేయాలి

ములుగురూరల్, జనవరి 4 : ఇందిరమ్మ ఇండ్ల సర్వేను నిర్ధిష్ట గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. ఇండ్ల సర్వే ప్రగతిపై శనివారం కలెక్టరేట్‌లో ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చే విధంగా మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు పనులను కల్పించాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సంపత్‌రావు, మహేందర్‌జీ, ఆర్డీవో వెంకటేశ్, అధికారులు పాల్గొన్నారు.

సునితకు కృత్రిమ కాలు ఏర్పాటు

వెంకటాపురం(నూగూ